Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org

# మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు

భారత మాత దాస్య శృంఖలాలను విప్లవ పోరాటం ద్వారానే తెంచగలమని, దేశంకోసం ఆత్మబలి దానం చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు. విశాఖ జిల్లావని పాండ్రంగి గ్రామంలో 1897 జూలై 7న నారాయణమ్మ, వెంకట్రామరాజుల దంపతులకు జన్మించారు. దేశభక్తి భావనలు సీతారామ రాజులో బాల్యదశలోనే అంకురించాయి.

విద్యార్థి దశపూర్తి కాగానే దేశమంతటా పర్యటించిన రామ రాజు, స్వాంత్రంత్య ఉద్యమ తీరుతెన్నులను పరిశీలించాడు. ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధుడైన బిపిన్ చంద్రపాల్ మన రాష్ట్రంను పర్యటిస్తూ ఇచ్చిన ఉపన్యాసాలు ప్రభావానికి లోనయ్యి ప్రత్యక్షంగా ఉద్యమంలోకి అడుగుపెట్టిన రామరాజు, అప్పటికీ 'సీత' అనే ఆమెతో వివాహం నిశ్చయ మయినా, దేశస్వాతంత్యం కోసం తన పెళ్లిన రద్దు చేసుకుని, సన్యాసిగా మారిన రామరాజు, ఆమే (సీత) అనుమతితో తన పేరుకు ముందు 'సీత' పేరును పెట్టుకొనగా, సీతారామ రాజుగా సార్ధక నామదేయమైంది.

విశాఖ ప్రాంతంలోని మన్యం (గిరిజన) ప్రజలు పడుతున్న కష్టాలు, కడగండ్లను స్వయంగా చూడటమే కాక, వారికి అండగా నిలిచి వారి జీవితాలలో కొత్త వెలుగును నింపుటకై నడుం కట్టిన సీతారామరాజు, మన్యం ప్రజలపై బ్రిటిష్ వారు చేస్తున్న అఘాయిత్యాలను ఎదుర్కొవాలని ప్రతిజ్ఞ బూనాడు, మన్యం ప్రజలు పూర్తిగా అడవులపై ఆధారపడి జీవనం సాగించేశారు. బ్రిటిష్ వారు అడవుల చట్టం చేసి అడవుల్లోని మన్యం ప్రజల అటవీ వినియోగంపై అంక్షలు విధించింది. అడవుల్లోని ఉత్పత్తులను సేకరించి, వారిని బీడు వ్యవసాయం చేసే వారిని రౌలత్ చట్టం క్రింద ఆంగ్లేయులు నిర్భందించి చిత్రహించలకు గురి చేసేవారు. మన్యం ప్రజలలో పాలు పంచుకొన్న సీతారామరాజు మన్య ప్రజలలో దేశభక్తిని, స్వాభి మానాన్ని రగిలించి, దేశభక్తుల సమూహాన్ని ఒక దానిని రూపొందించుకుని దాని సాయంతో బ్రిటిష్ వారికి వ్యతి రేకంగా పోరాటం సాగించారు. గంటందొర, మల్లుదొర, అగ్గి రాజుల వంటి సమర్ధులతో సమాలోచనలు జరిపి, మన్య ప్రజలకు యుద్ధ విద్యలు నేర్పి వీరందర్ని సమీకరించి, బ్రిటిష్ వారినెదిరించటానికి తానే నాయకుడిగా, తన అనుచరులతో కలసి కొండదళంతో కలిసి, పోలీస్‌స్టేషన్‌లపై దాడి చేసి, వాటి నుండి ఆయుధాలను సంపాదించటం జరి గింది. అలా వీరి దాడి మొదటిగా గురి అయినది చింతపల్లి పోలీస్‌స్టేషన్ తరువాత కృష్ణదేవిపేట, రాజవొమ్మంగి స్టేషన్లలో నిర్భందంలో ఉన్న మన్యం పెద్దలను విడిపించడంతో, బ్రిటిష్ వాళ్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది.

బ్రిటిష్ ప్రభుత్వంపై తిరుగుబాటు నిర్వహించిన అల్లూరి సీతారామరాజు ఆచూకీ తెలపమని, మన్య ప్రజలను బ్రిటిష్ ప్రభుత్వం సైన్యాన్ని రప్పించి హింసించసాగింది. నా మన్య ప్రజలను నా ఒక్కని గురించి హింసించటం తగదని, నేను మీ వద్దకు వచ్చి మాట్లాడుతానని, బిట్రిష్ వాళ్లకు కబురుపంపి, వారి దగ్గరకు ఒంటరిగా వెళ్లిన సీతారామ రాజుని బ్రిటిష్ సైన్యం చుట్టుముట్టి, ఎటువంటి హెచ్చరికలు లేకుండానే వారు తుపాకుల తూటాలతో కాల్చారు.

అయితే వారి కాల్పులకు బెదరకుండా సింహంలా గర్జించి, తనరక్తం మరో సీతా రామరాజుకి జన్మని స్తుందని..నా మన్య ప్రజలు బ్రిటిష్ వారైన మిమ్ముల్ని తరిమి కొడతారని హెచ్చరిస్తూ "వందే మాతరం" అంటూ నినదిస్తూ, 27 సంవత్సరాల వయసులో దేశం కోసం..మన్య ప్రజలకోసం బలిదానం అయిన త్యాగజీవి మన్య ప్రజల ఆత్మీయుడు అల్లూరి సీతారామరాజు.

సీతారామరాజు చేసిన పోరాట పటిమ దేశ మంతటా సంచలనాన్ని రేపింది. కొండదళం నాయ కుడిగా మన్యంప్రజలలో దేశభక్తిని రగిలించి, బ్రిటిష్ సైన్యాన్ని ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించిన సీతారామరాజు నడిపిన విప్లవ పోరాటం భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది.

"సీతారామరాజు వంటి విప్లవ సింహం ఏ ఉత్తరాదినో బెంగాల్‌లోను జన్మించి ఉండి ఉంటే ఎందరో విప్లవకారుల కాన్న సీతారామరాజు పోరాటం, బలిదానం ఘనతకెక్కింది."



అయినా ఆయన విప్లవ పంథా నా వంటి వారికి నిరంతరం స్ఫూర్తిదాయకమని నేతాజీ సుభాష్ చంద్రబోస్, సీతా రామరాజు బలిదానం తరువాత ఘనంగా నివాళి సర్పిస్తూ మాట్లాడినారు. అందుకనే మన్య వీరుడు అల్లూరి సీతారామరాజు నిత్య ప్రాత:స్మరణీయులు

**వేదుల జనార్ధనరావు**

Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org